

మంత్రి పొన్నం ప్రభాకర్

మంత్రి సీతక్క



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

సర్కారు లక్ష్యాలు నెరవేర్చండి..

హనుమకొండ సిటీ, జనవరి 20: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉమ్మడి జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శనివారం ఆయన వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చారు. హనుమకొండలోని కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాల అభివృద్ధి అంశంపై అంతర్గతంగా సమీక్ష జరిపారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచం ద్రునాయక్, ఎమ్మెల్యేలు మురళీనాయక్, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, యశస్వినీరెడ్డితో పాటు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉదయం 11:30గం టలకు ఆరంభమైన సమీక్ష.. సాయంత్రం 5:15గంటల వరకు కొనసాగింది. ప్రతీ జిల్లాలోని నియోజకవర్గాల వారిగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష జరిపారు. అధికా రుల నుంచి నివేదికలు కోరారు. ఎమ్మెల్యేల ప్రతిపా దనలను మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఆయా నియోజకవర్గాల అభివృద్ధి, ప్రజల సమస్యలు, పరిష్కా ర చర్యలు, నిధుల వ్యయం, కేటాయింపు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఎమ్మెల్యేల ప్రతిపాదనలు సేకరించి వాటిని ఆచరణలో పెట్టే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఉపేక్షించబోమని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఇరిగేషన్, పంచాయతీరాజ్ పనులే కీలకంగా..

వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ పనులే కీలకంగా సమీక్ష జరిగింది. జిల్లాలోని వ్యవసాయ సాగు, తాగునీటి వనరులు, ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలు, పూర్తయినవి, అమల్లో ఉన్నవి, ఇంకా ప్రారంభించని ప్రాజెక్టుల విషయాలను మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చర్చించారు. అదే విధంగా పంచాయతీరాజ్ శాఖ పనులును సమీక్షించారు. బీఆర్‌ఎస్ పాలనలో నియోజకవర్గాల వారిగా ప్రకటిం చిన ప్రాజెక్టులను అధికారుల నుంచి అడిగి తెలుసుకు న్నారు. ప్రకటించిన ప్రాజెక్టులు ఆచరణలోకి వచ్చా యా.. లేదా.. అసలే చేపట్టనివి ఎన్ని? ప్రారంభించి వదిలేసినవి ఎన్ని? అనే వివరాలను అధికారుల నుంచి సమగ్రంగా సేకరించి సమీక్ష జరిపారు. ప్రతీ నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు, నిధుల కేటా యింపు, నిర్దేశిత లక్ష్యాలు, అభివృద్ధి పనుల ముగింపు అంశాలపై అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు లు, కంప్యూటరీకరణను చర్చించారు. రెండు పడక గదుల నిర్మాణం, పంపిణీ వివరాలను సమీక్షిం చారు. 12 నియోజకవర్గాల పెండింగ్ సమస్యల పరిష్కార చర్య లు చేపట్టాలని, అభయహస్తం హామీలను నెరవేర్చాల ని సూచించారు. అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని, ప్రజల సమస్యలు, అభివృద్ధి ఫలాలే పని తనానికి కొలమానమని స్పష్టం చేశారు.

- ప్రజలు, ప్రభుత్వానికి వారథులు మీరే..
- నిర్లక్ష్యాన్ని ప్రదర్శించే అధికారులను ఉపేక్షించం
- అమల్లో ఉన్న ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయండి
- ఇరిగేషన్, పంచాయతీరాజ్ పనులు కీలకం
- ప్రాజెక్టులు, నిధులు, పూర్తిపై మరింత సమాచారమివ్వాలి..
- ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి సమీక్షలో మంత్రి శ్రీనివాస్‌రెడ్డి
- జిల్లాల వారీగా సుదీర్ఘంగా చర్చించిన పొంగులేటి

జాతరను విజయవంతం చేద్దాం..

మేడారం జాతరను సమష్టిగా విజయవంతం చేద్దామని మంత్రి సీతక్క కోరారు. జాతర కోసం ప్రభుత్వం రూ.105కోట్లు కేటాయించిందని

మిగతా 7వ పేజీలో..

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్‌ఎస్

అభివృద్ధి సమావేశం కాంగ్రెస్ వర్సెస్ బీఆర్‌ఎస్‌గా మారింది. బీఆర్‌ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల మధ్య జరిగిన సంభాషణ సమావేశాన్ని వేడెక్కించింది. కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి సమావేశంలో పాల్గొనడం, కమలాపూర్‌లో కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ, ప్రోటోకాల్ అంశాలు రగడకు కారణమయ్యాయి. జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనకు ప్రోటోకాల్‌ను ఇవ్వడం లేదని, తన నియోజకవర్గంలో కూడా అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఎమ్మెల్యే కాని వారిని సమావేశంలో ఎలా ఉంటారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించినట్లు తెలిసింది. ఇదే క్రమంలో తనకు తెలియకుండా కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ జరిగిందంటూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చెప్పడంతో మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 7వ పేజీలో..

ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అధిక నిధులు

- మేడారం జాతరకు రూ.105కోట్లు
- ప్రజాభిప్రాయానికి అనుగుణంగా మాస్టర్‌ప్లాన్
- ప్రగతి భవన్ నిర్మాణానికి 8 నెలలు.. కాళోజీ కళాక్షేత్రానికి పదేళ్లా..?
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

7



కరుణాపురం వద్ద జంక్షన్, ఫ్లైఓవర్ నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

అభివృద్ధి పనులపై మంత్రి నజర్

- వివిధ ప్రాంతాలను సందర్శించిన మంత్రి పొంగులేటి

వరంగల్ నగర పర్యటనకు శనివారం వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నగరాభివృద్ధి ప్రణాళికలు, పనులను పరిశీలించారు. కరుణాపురం వద్ద వరంగల్ వెళ్లే దారిలో జంక్షన్ నిర్మాణం, స్వాగత తోరణం, రింగ్ రోడ్డు బ్రిడ్జి మీదుగా హైదరాబాద్-హనుమకొండ జాతీయ రహదారికి అనుసంధానంగా ఫ్లైఓవర్ నిర్మాణం అంశాలను పరిశీలించారు.

వివరాలు : 7లో..



జవహర్ కాలనీ పోలింగ్ కేంద్రంలో ఓటర్ల నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

ఓటరు క్యాంపెన్‌ను వినియోగించుకోవాలి

కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, జనవరి 20: జిల్లాలో ఏ ర్పాటు చేసిన ఓటరు స్పెషల్ క్యాంపెన్‌ను 18ఏ ళ్లు నిండిన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. వర్ధన్న పేట నియోజకవర్గం హసన్‌పర్తి మండలం గో పాల్‌పూర్ జవహర్‌కాలనీ పోలింగ్ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించా రు. ఓటర్ల నమోదు రిజిస్ట్రర్లను పరిశీలించారు. బూత్ లేవల్ అధికారుల పనితీరును పర్యవేక్షిం చారు. బూత్ లేవల్ యాప్‌ను పరిశీలించి ఫాం-6, ఫాం-7, ఫాం-8 జనరేట్ అప్‌డేట్‌ను హౌస్ టు హౌస్ సర్వే రిజిస్ట్రర్లను కలెక్టర్ పరిశీ లించారు. పటిష్ఠమైన ఓటరు జాబితా తయారికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ని కల ఓటరు నమోదుపై స్పెషల్ క్యాంపెనింగ్‌లో అర్హత కలిగిన వారు నూతన ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డు లో మార్పుచేర్పులకు సైతం అవకాశముం దన్నా రు. శనివారం జిల్లా వ్యాప్తంగా 791 పోలింగ్ కేం ద్రాల్లో బూత్ లేవల్ అధికారులు ప్రజలు అందు బాటులో ఉన్నారని, ఆదివారం కూడా యథావి ధిగా విధులు నిర్వహిస్తారని కలెక్టర్ పేర్కొన్నా రు. తనిఖీల్లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులు పాల్గొన్నారు.



జోరుగా.. హుషారుగా..

- ఆకట్టుకున్న ఈవెంట్లు
- ఆలోచింపచేస్తున్న ఎగ్జిబిట్లు
- వివిధ అంశాలపై వర్క్‌షాపులు
- ప్రముఖుల ప్రసంగాలు
- సందడిగా రెండో రోజు టెక్నోజియాన్
- ఆవిష్కృతమైన మినీ భారతం

వరంగల్ నిట్ కళాశాలలో రెండోరోజు శనివారం టెక్నోజియాన్ (సాంకేతిక ఉత్సవం)-2024 జోరుగా హుషారుగా సాగింది. శుక్రవారం నిర్వహించిన ఈవెంట్లు రెండోరోజు కూడా కొనసాగాయి. వివిధ అంశాలకు సంబంధించి రూపొందించిన సుమారు మరో 40 కొత్త ఈవెంట్లు శనివారం జరిగాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నిట్ కళాశాలలకు చెందిన విద్యార్థులు రూపకల్పన చేసిన ఈ ఈవెంట్లు సరికొత్త సాంకేతికతలను ఆవిష్కరించాయి. ఒక్కో ఈవెంట్ ఒక్కో ప్రత్యేకతను చాటాయి. సాంకేతిక ప్రపంచంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న నూతన పోకడలను దృష్టిలో ఉంచుకొని వాటికి అనుగుణంగా వీటిని రూపొందించారు. దైనందిన జీవితంలో ప్రజల అవసరాలు, భవిష్యత్తులో ఎదురయ్యే నూతన సవాళ్లను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ ఈవెంట్లలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ ప్రతిభాపాటవాలను చాటుకున్నారు.

- హనుమకొండ (ఆంధ్రజ్యోతి)/ కాజీపేట

7



ఎస్‌ఎంసీ ఎన్నికలకు వేళాయే

● ఎన్నికల షెడ్యూల్ విడుదల ● 757 పాఠశాలలకు ఎన్నికలు

వరంగల్ సిటీ, జనవరి 20: పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్‌ఎంసీ)ల ఎన్నికలకు రంగం సిద్ధమైంది. శని వారం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నోటిఫికేషన్ ప్రతులను నోటీస్ బోర్డుల్లో ప్రదర్శించారు. జిల్లాలోని 757 వివిధ యాజమాన్య పాఠశాలల్లో ఈనెల 29న ఎన్నికలు జరగనున్నాయి. దీంతో హెచ్‌ఎంలు ఏర్పా టులో నిమగ్నమయ్యారు. ఇప్పటికే తల్లిదండ్రుల జాబితా లను సిద్ధం చేసి నోటీసు బోర్డులో నోటిఫికేషన్‌తోపాటు ప్రదర్శించారు. కరోనా కంటే ముందు నవంబరు 30, 2019లో ఎస్‌ఎంసీ ఎన్నికలు జరిగాయి. కమిటీకి రెండేళ్ల కాలపరిమితి ఉంటుంది. కరోనాతో ఎన్నికల నిర్వహణ లేకపోవడంతో 2021 నుంచి ఉన్న కమిటీలనే పొడిగిస్తూ వచ్చారు. కాగా గతంలో ఈ ఎన్నికలు రాజకీయ రం గును పులుముకున్నాయి. రాజకీయ నిరుద్యోగులకు ఎస్ ఎంసీ చైర్మన్ పదవిని కట్టబెట్టేందుకు అప్పటి టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఈ ఎన్నికల్లో చక్రం తిప్పారు. అయితే ఇప్పు డు ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. పాఠశా లల అభివృద్ధి కోసం పనిచేయాల్సిన కమిటీల ఎన్నికల చిత్రం ఏమవుతుందో వేచి చూడాల్సి ఉంది.

కమిటీకి చట్టబద్ధత..

పాఠశాల ప్రగతికి, విద్యాహక్కు చట్టం అమలుకు, బాలల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేయబడిన చట్టబద్ధత కలిగిన వ్యవస్థే ఈ పాఠశాల యాజ మాన్య కమిటీ (ఎస్‌ఎంసీ). విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 21(1) ప్రకారం అన్ ఎయిడెడ్ (ప్రైవేట్) పాఠ శాలల్లో తప్ప మిగతా అన్ని పాఠశాలలు ప్రభుత్వ, స్థానిక సంస్థ ల బడులు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, యూఆర్‌ఎస్ లు, అన్ని సంక్షేమ గురుకుల పాఠశాలలతోపాటు ఎయి డెడ్ పాఠశాలల్లోనూ పాఠశాల యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేయాలి. సంబంధిత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షులు, ఆ ప్రాంత స్థానిక సంస్థకు ఎన్నికైన ప్రజాప్రతినిధి, ఉపాధ్యా యులతో పాఠశాల యాజమాన్య


మిగతా 8వ పేజీలో..

ఎన్నికలు జరిగే పాఠశాలలు..

అన్ని కలిపి జిల్లాలో 757 పాఠశాలల్లో ఎన్నికలు జరగనున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు 77 ఉండగా, స్థానిక సంస్థల పాఠశాలలు 568, కేజీబీవీలు 10, మోడల్ స్కూల్స్ 6, యూఆర్‌ఎస్‌లు 1, రెసిడెన్షియల్స్ 1, ఎయిడెడ్ 59 ఉన్నాయి. అలాగే, ఎయిడెడ్ ఓరియెంటల్స్ 2, సోషల్ వెల్ఫేర్ 4, ట్రైబల్ వెల్ఫేర్ 4, గిరిజన ఆశ్రమ 3, ప్రభుత్వ గిరిజన పాఠశాలల12, బీసీ వెల్ఫేర్ 6, మైనారిటీ వెల్ఫేర్ 4 ఉండగా, వీటన్నింటికీ ఎన్నికలు జరగనున్నాయి.

ఎన్నికల షెడ్యూల్

- 20న ఎన్నికల షెడ్యూల్ ప్రకటన
- 22, 23 తొలి జాబితా, అభ్యంతరాల స్వీకరణ
- 24నతుది జాబితా ప్రకటన, ఎన్నికల నిర్వహణ
- 29న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 1.30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక.










అన్ని రంగాల్లో సాంకేతికతే కీలకం


- సవాళ్లను అధిగమిస్తేనే విజయం
- టెక్నోజియాన్‌లో రెడ్ బస్ సీఈవో ప్రకాశ్ సంగం


విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రకాశ్ సంగం

హనుమకొండ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో సాంకేతికతే కీలకమని, ప్రస్తుత ప్రపంచంలో సాంకేతిక సాయం లేకుండా ముందుకు వెళ్లలేమని రెడ్‌బస్ సీఈవో ప్రకాశ్ సంగం అన్నారు. వరంగల్ నిట్‌లో టెక్నోజియాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన అతిథి ప్రసంగం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిట్ క్యాంపస్‌లోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ.. ముఖ్యంగా వ్యాపార రంగంలో సాంకేతికత కీలకభూమిక పోషిస్తుందన్నారు. సాంకేతికత జీవితాలను ఎలా మారుస్తుందో ఇంజనీర్లు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రతీ రంగంలో సవాళ్లు, సమస్యలు ఉంటాయని, వాటిని అర్థం చేసుకొని పరిష్కరించుకుంటూ వెళ్లడంతోనే విజయం సాధ్యం అవుతుందన్నారు. రెడ్ బస్ మార్కెట్‌లో పోటీని ఎలా ఎదుర్కొన్నది, వాటిని ఎలా అధిగమించింది సోదాహరణగా ఆయన వివరించారు. పట్టుదల, కృషి, నిబద్ధత, నిజాయితీలే ప్రతీ మనిషి విజయ శిఖరాలను అందుకోవడానికి నిచ్చెనమెట్లలాగా ఉపయోగపడతాయన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తరగతి గదిలో తాము నేర్చుకున్నదే కాకుండా క్షేత్రస్థాయిలో దానిని ఆచరణాత్మకం చేయాలని అన్నారు. అప్పుడే మనం నేర్చుకున్న జ్ఞానానికి సార్థకత లభిస్తుందన్నారు. రెడ్ బస్ సీఈవోగా తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.











సాంకేతిక విజ్ఞానదాయిని
టెక్నోజియాన్

▸▸ విద్యార్థుల మనోభావాలు

ప్రతిష్ఠాత్మకమైన వరంగల్ నిట్ కళాశాలలో నిర్వహిస్తున్న టెక్నోజియాన్ విజ్ఞానదాయకంగానూ, స్ఫూర్తిమంతంగానూ ఉందని ఇందులో పాల్గొంటున్న పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు. టెక్నోజియాన్‌లో పాల్గొనడం తమ అదృష్టంగా పేర్కొన్నారు. ఎన్నో కొత్త విషయాలను నేర్చుకుంటున్నామని చెప్పారు. తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించాలనుకునే ఇంజనీరింగ్ విద్యార్థులు ఇలాంటి టెక్నోఫెస్ట్‌లో తప్పకుండా పాల్గొనాలని అన్నారు. వారి మాటల్లోనే..

పాల్గొనడం ఇది మూడోసారి



మధురెడ్డి, బీటెక్ ఫైనల్ ఇయర్ (ట్రిపుల్ ఈఈ), గుంటూరు

వరంగల్ నిట్‌లో నిర్వహిస్తున్న టెక్నోజియాన్‌లో వరుసగా పాల్గొనడం ఇది మూడోసారి. హాజరైన ప్రతీసారి సాంకేతికంగా కొత్త విషయాలను నేర్చుకుంటున్నాను. సరికొత్తగా చోటుచేసుకుంటున్న సాంకేతిక ఆవిష్కరణలను అర్థం చేసుకోవడానికి, సాంకేతికంగా మన ఆలోచనలకు పదును పెట్టడానికి టెక్నోజియాన్ మంచి వేదిక.

కొత్త ఆలోచనలకు అంకురం టెక్నోజియాన్



దేవిశ్రీ, బీటెక్ ట్రిపుల్ ఈ, వైజాగ్

విద్యార్థులో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు, వినూత్న సాంకేతిక ఆవిష్కరణలకు సమష్టిగా కృషి చేయడానికి టెక్నోజియాన్ ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. విద్యార్థుల్లో వైజ్ఞానిక జిజ్ఞాసను పెంపొందించేందుకు టెక్నోజియాన్‌ను మించిన వేదిక మరొకటి లేదు. ఈ ఈవెంట్ టీమ్ లీడర్‌గా తాను ఈ టెక్‌ఫెస్ట్‌లో పాల్గొంటున్నాను

కొత్త జ్ఞానానికి ద్వారం టెక్నోజియాన్



హర్ష, మెకానికల్ సెకండ్ ఇయర్, హైదరాబాద్

జ్ఞానాన్ని విస్తరింప చేసుకునేందుకు, నలుగురితో కలిసి పనిచేసేందుకు, మనలోని భావాలను ఇతరులతో పంచుకునేందుకు టెక్నోజియాన్ ఎంతో ఉపయోగపడుతుంది. మొదట్లో నాకు స్టేజి ఫియర్ ఉండేది. టెక్నోజియాన్‌లో పాల్గొన్న తర్వాత అది పోయింది. నాలో నాయకత్వ లక్షణాలు బలపడ్డాయి. టెక్నోజియాన్ నిర్వహణ బాగుంది. ఏర్పాట్లు బాగా చేశారు.

- సుబేదారి

జోరుగా.. హుషారుగా...

▸▸ సందడిగా రెండో రోజు టెక్నోజియాన్

హనుమకొండ(ఆంధ్రజ్యోతి)/కాజీపేట, జనవరి 20: టెక్నోజియాన్‌లో భాగంగా నిట్ క్యాంపస్‌లో ప్రదర్శనగా పెట్టిన పలు సాంకేతిక ఎగ్జిబిట్లు విద్యార్థును విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ హాళ్లలో, క్యాంపస్ ఆవరణలో వీటిని నిర్వహించారు. నిట్ విద్యార్థులతో పాటు నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు స్వయంగా రూపొందించిన సైన్స్ ఎగ్జిబిట్లు సైతం టెక్నోజియాన్‌లో సందర్శనార్థం పెట్టారు. టెక్నోజియాన్ అంటే ఉన్నత సాంకేతిక విద్యా సంస్థల విద్యార్థులకే పరిమితం చేయకుండా పాఠశాల స్థాయిలో సైన్స్ పట్ల ఆసక్తి కలిగిన ఔత్సాహిక విద్యార్థులను సైతం ప్రోత్సహించే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేశారు. నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు టెక్నోజియాన్‌లోని ఈవెంట్లు, ఎగ్జిబిట్లను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీనితో నిట్ క్యాంపస్ విద్యార్థులతో సందడిగా మారింది. అడుగడుగునా సాంకేతిక సౌరభాలు గుబాళించాయి. ఉదయం 9 గంటల నుంచే టెక్నోజియాన్ కార్యక్రమాలు ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగాయి.

వర్క్‌షాపులు

ఒకపక్క ఈవెంట్ల నిర్వహణతో పాటు మరోపక్క వివిధ అంశాలపై వర్క్‌షాపులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో వైజ్ఞానిక ప్రసంగాలు కూడా కొనసాగాయి. ఎలక్ట్రికల్ వెహికిల్ మోడలింగ్, సిమ్యులేషన్‌పై వర్క్‌షాపును ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇద్దరు ప్రొఫెసర్లు నిర్వహించారు. వీరు మ్యాట్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి సిమ్యులేషన్ ద్వారా ఎలక్ట్రికల్ వాహనాన్ని ఎలా రూపొందించాలో విద్యార్థులకు ప్రదర్శన రూపకంగా వివరించారు. దీనితో పాటు రాపిడ్ ప్రోటోటైపింగ్, 3డి ప్రింటింగ్‌పై నిర్వహించిన మరో వర్క్‌షాపు కూడా విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నది. మెకానికల్ ఇంజనీరింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాపులో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్యాప్చర్ ఎక్స్ అనే సైబర్ భద్రతపై ప్రాథమిక అవగాహనకు శిక్షణనిచ్చే మరో వర్క్‌షాపు కూడా ఈ టెక్నోజియాన్‌కే హైలైట్. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సొసైటీ ఈ వర్క్‌షాపును సమన్వయం చేసింది.

వైజ్ఞానిక ప్రసంగం

రెడ్‌బస్ జర్నీపై రెడ్‌బస్ సీఈవో ప్రకాశ్ సంగం ఇచ్చిన అతిథి ఉపన్యాసం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ ప్రసంగం విని చాలా మంది విద్యార్థులు స్ఫూర్తి పొందారు. రెడ్‌బస్ జర్నీ ప్రస్థానంలో ఎదురైన సవాళ్లు, ప్రతిఘటనలు, విజయాలపై ప్రకాశ్ సంగం సుదీర్ఘంగా ప్రసంగించారు. విద్యార్థులు ఆయనతో కలిసి ఫొటో దిగేందుకు ఉత్సాహం చూపారు. తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



పింగ్ పాంగ్ లాంచర్ ఈవెంట్‌లో పాల్గొన్న విద్యార్థులు

రెండో రోజు ఈవెంట్లు

ఇన్‌సైట్ ఎక్స్, క్యాప్చర్ ఎక్స్, పరిష్కార్, ఆటో ప్రాగస్, వెహికిల్ డెమోన్‌స్ట్రేషన్, డిబగ్గింగ్ మానియా, ఇన్నోవేటివ్ స్పీయర్ ఎక్స్‌పో, విర్చువల్ వరల్డ్, ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్, కెమ్ ఈ కేస్, కెమ్ ఈ లిబ్రింత్, సైన్స్ ఎక్స్‌పో, కెమ్ ఫైర్, కెమ్ స్టోరీ, ఎక్స్‌పర్ట్ లెక్చర్, లేజర్ బీస్ట్ గేమ్, ఇన్నోవేటివ్ పెయింటింగ్, మ్యాథ్స్ అండ్ రేట్స్, ఆర్కాడీరియమ్, మైండ్ గ్రిండ్, మెటల్షన్, మెటా రష్, పేపర్ ప్రజంటేషన్, ఎలక్ట్రిక్ ఎక్స్‌పో, రెసిస్టెన్స్ రిలే రేస్, పీజో పవర్ ఆర్కెడ్ నిర్వహించారు. స్పాట్‌లైట్ ఈవెంట్ల విభాగంలో వీఆర్ క్రికెట్, ఎస్కేప్ రూమ్ 1, ఎస్కేప్ రూమ్ 2, ఆర్ బగ్గీ నిర్వహించారు. వీటితో పాటు స్టాడ్‌ప్రో, మ్యాట్‌ల్యాబ్ వినియోగించడం ద్వారా ఈవి స్టిమ్యులేషన్‌పై వర్క్‌షాపులు జరిగాయి. డాక్టర్ నిపట్లపల్లి నర్సమ్మ గెస్ట్ లెక్చర్ ఇచ్చారు.

నేడు విజేతల ఎంపిక

వరంగల్ నిట్‌లో జరుగుతున్న టెక్నోజియాన్‌లో భాగంగా చివరి రోజైన ఆదివారం ఈవెంట్లతో పాటు వర్క్‌షాపులు, గెస్ట్‌లెక్చర్లు కూడా ఉంటాయి. సాయంత్రం 6 గంటలకు ఆడిటోరియంలో ముగింపు కార్యక్రమం ఉంటుంది. ఇందులో టెక్నోజియాన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాల ప్రదానం ఉంటుంది.

త్రీడీ ప్రింటర్



బ్యాడ్జీలు, కీచైన్లను ముద్రించడానికి ఉపయోగించే ప్రింటర్ ఇది. స్కూల్ విద్యార్థుల బ్యాడ్జీలను కానీ, వివిధ కంపెనీల కీచైన్లు, ఇతరత్రా లోగోలను డిజైన్‌చేసి దానిని కంప్యూటర్‌కు అనుసంధానం చేయడం ద్వారా కొద్ది నిమిషాల్లోనే వాటిని ముద్రణలోకి తీసుకురావచ్చు. దీనివల్ల ఖర్చు తక్కువ. సమయం కూడా వృథాకాదు. త్రీడీ ప్రింటర్‌ను పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

ఆర్టిమేనియా



ఇది నైపుణ్యంతో రోబోలను నిర్దేశిత గమ్యస్థానం వరకు నడిపే ఈవెంట్. ఇందులో పాల్గొనే వారు తమ రోబోలతో పాల్గొనాల్సి ఉంటుంది. రోబోలు నడిపే మార్గంలో అనేక అడ్డంకులు ఉంటాయి. వాటిని అధిగమిస్తూ నిర్దేశిత గమ్యానికి రోబోలను ఎవరైతే విజయవంతంగా నడిపిస్తారో వారే విజేతలు.

పోటా పోటీగా ఈవెంట్లు

● వినూత్న రీతిలో నిర్వహణ ● ఉత్సాహంగా పాల్గొంటున్న విద్యార్థులు

హనుమకొండ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నిట్‌లో నిర్వహిస్తున్న టెక్నోజియాన్‌లో భాగంగా ప్రదర్శిస్తున్న పలు ఈవెంట్లు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. విద్యార్థులు ఈవెంట్లలో పోటాపోటీగా పాల్గొంటున్నారు. విజేతలుగా నిలవడానికి శ్రమిస్తున్నారు. ఈవెంట్లలో మచ్చుకు కొన్ని...

ఈపీవీ రేసింగ్



టెక్నోజియాన్‌లోని రెండు అక్షరాలు టిజెడ్‌తో ఒక డిజైన్‌ను రూపొందించారు. ఈ డిజైన్‌లో గీతలను తాకకుండా రోబో లను నడపాలి. ఇలా ఎవరైతే నడుపుతా రో వారే విజేతలు. నగదు బహుమతిని అందచేస్తారు. ఈ ఈవెంట్‌లో 40మందికి పైగా విద్యార్థులు రోబోలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. రోబోలను చాకచక్యంగా నడపడమే ఈ ఈవెంట్ లక్ష్యం

ఆల్ టెర్రేయిన్ వాహనం



వరంగల్ నిట్‌లోని మెకానికల్ విద్యార్థులు స్వయంగా రూపొందించిన ఈ ఆల్ టేర్రేయిన్ వాహనం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కొండలు, గుట్టలు, ఇతర ఎత్తైన ఏ ప్రాం తంలోనైనా ఈ వాహనం నడవగలుగుతుంది. ఇటీవల నిర్వహించిన వాహనాల ప్రదర్శనలో దీనికి రూ.15వేల నగదు బహుమతి కూడా లభించింది. ప్రస్తుతం సింగిల్ సీటర్ వాహనాన్ని రూపొందించారు. దీనిని తయారు చేయడానికి రూ.10లక్షల వరకు ఖర్చయింది. ఇందులో ఉపయోగించిన విడిభాగాలన్నీ విద్యార్థులే స్వయంగా తయారు చేశారు.

పియోజ్ పవర్ ఆర్కాడ్



వరంగల్ నిట్‌లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సొసైటీ వారు ఈ పరికరాన్ని రూపొందించారు. వ్యక్తుల శక్తిని అంచనా వేయడానికి రూపొందించిన పరికరం ఇది. పీజోమెటీరియల్‌తో ప్యాడ్‌ను రూపొందించారు. దీనిపై సుత్తితో ఒక మనిషి కొడితే ఉత్పన్నమయ్యే శక్తిని పీజోమెటీరియల్ సర్క్యూట్ రికార్డు చేసి దానికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ స్క్రీన్‌పై ప్రదర్శిస్తుంది. మెకానికల్ ఎనర్జీని ఎలక్ట్రికల్ ఎనర్జీగా మార్చడమే ఈ పరికరం ముఖ్య ఉద్దేశ్యం.

పిక్సల్ నుంచి పోర్ట్రేయిట్‌లు



కంప్యూటరైజ్ న్యూమెరికల్ కంట్రోలర్ మెషిన్ నిజమైన ఇమేజ్‌ను రూపొందించడమే ఈ ఈవెంట్ ముఖ్య ఉద్దేశం. సాధారణంగా ఒక వ్యక్తి చిత్రాన్ని పెన్సిల్‌తో లేదా రంగులతో చేయితో వేస్తాం. లేదా ఫోటో తీస్తాం. కానీ ఇక్కడ ఒక వ్యక్తి చిత్రాన్ని న్యూమెరికల్ కంట్రోలర్ మెషిన్ కంప్యూటర్ సహాయంతో నిజమైన ఇమేజ్‌గా కొద్ది సెకండ్లలో రూపొందిస్తుంది.

ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అధిక నిధులు

▸▸ ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తాం

▸▸ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హనుమకొండ సిటీ, జనవరి 20 : రాష్ట్ర బడ్జెట్‌లో వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో ఆడంబరాలు, ఆర్భాటాలే తప్ప.. అభివృద్ధిని ఆచరణలో చూపలేదని విమర్శించారు. శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి అంశంపై హనుమకొండలోని కలెక్టరేట్‌లో సమీక్ష జరిపారు. సమీక్ష అనంతరం మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు తమ స్వార్థప్రయోజనాల నెరవేర్చుకునేందుకే పాలన సాగించారన్నారు. అంతేకానీ.. ప్రజలకు, నియోజకవర్గాలకు ఉపయుక్తమయ్యే అభివృద్ధిని సాధించలేదని విమర్శించారు. ప్రతీ ప్రాజెక్టు ప్రకటన వెనుక స్వలాభం చూసుకున్నారని ఆరోపించారు. ఆ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో కానీ, ప్రజలకు ఉపయోగపడేలా మలచడంలో నిజాయితీగా వ్యవహరించలేదని మండిపడ్డారు. ప్రతీ శాఖలో ఇదేతీరు నెలకొందన్నారు. వీటన్నింటినీ కూలంకశంగా సమీక్షించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో ప్రకటించిన ప్రాజెక్టుల వల్ల ప్రజలకు జరిగే మేలు, నిధుల వ్యయం, వాటి పూర్తి తదితర అంశాలను సమీక్షించి నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. ప్రజాపాలన ద్వారా సేకరించిన దరఖాస్తుల కంప్యూటీకరణ తదుపరి అమలు ప్రక్రియ ఉంటుందన్నారు.

ప్రజాభిప్రాయానికి అనుగుణంగా మాస్టర్ ప్లాన్



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

వరంగల్ నగరాభివృద్ధి కోసం ప్రజాభిప్రాయానికి అనుగుణమైన మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేయనున్నట్లు మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తమ స్వార్థ ప్రయోజనాలు, భూములకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించారని ఆరోపించారు. దీనిని ప్రక్షాళన చేసి సమగ్ర సవరణలతో నగరాభివృద్ధి, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆమోదయోగ్యమైన మాస్టర్‌ప్లాన్ తీసుకొస్తామన్నారు. ఇందుకు కొంత సమయం పడుతుందని చెప్పారు. నగరంలో త్వరలోనే రెండు పడక గదుల పంపకాన్ని చేపడతామన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఇళ్ల లేని పేదలకు ఇళ్ల స్థలం, రూ.5 లక్షలు అందచేస్తామన్నారు.

మేడారం జాతరకు రూ.105 కోట్లు

మేడారం జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.105కోట్లు కేటాయించిందని మంత్రి సీతక్క వెల్లడించారు. తొలుత రూ.75 కోట్లు ప్రకటించామని, మరో రూ.30 కోట్లు కూడా జాతర నిర్వహణకు ఇవ్వనున్నట్లు చెప్పారు.

కాళోజీ కళాక్షేత్రానికి పదేళ్లా..?

బీఆర్ఎస్ పాలన ఎంత స్వార్థరహితమో హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రమే నిదర్శనమని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ప్రగతిభవన్ 8నెలల్లో పూర్తయ్యిందని, కాళోజీ కళాక్షేత్రం మాత్రం పదేళ్లు గడిచినా పూర్తి కాలేదన్నారు. యుద్ధ ప్రాతిపదికన కళాక్షేత్రాన్ని తాము పూర్తి చేయనున్నట్లు చెప్పారు.

కాలువల అభివృద్ధికే మోక్షం లేదు..

ఇరిగేషన్ ప్రాజెక్టు పేరిట బీఆర్ఎస్ బీరాలు పలికిందని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, పచ్చని తెలంగాణగా మారుస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు నీటి మూటలయ్యాయని దుయ్యబట్టారు. ఇరిగేషన్‌పరంగా తెలంగాణను ప్రపంచానికే రోల్ మోడల్‌గా నిలుపుతామని ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్.. కనీసం ప్రధాన కాలువలను అభివృద్ధి చేయలేదని విమర్శించారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు అస్తవ్యస్తంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇరిగేషన్ రంగంపై ప్రత్యేక దృష్టితో ఉందన్నారు. బీఆర్ఎస్‌లా కాకుండా పక్కా ప్రణాళికలతో ప్రాజెక్టులను పూర్తి చేస్తామని వెల్లడించారు.

కబ్జారాయుళ్లను వదలం

ప్రభుత్వ భూములను దొడ్డిదారిన కాజేసిన బీఆర్ఎస్ నేతలను వదలమని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. కబ్జారాయుళ్లు ఎంతటి వారైనా సరే చర్యలు ఉంటాయన్నారు. అన్యాక్రాంతమైన భూములను జీవో 59 ద్వారా అర్హులైన పేదలకు అందచేస్తామన్నారు.

ప్రజలు పండబెట్టారు..

పులి వస్తోంది.. అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నకు మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పులి వంద మీటింగ్‌లు పెట్టింది.. ఏం జరిగింది.. ప్రజలు పండబెట్టారంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను ప్రజలు తిరస్కరించిన సంగతి గుర్తించాలన్నారు. ఇక జనవరి నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించొద్దనే ప్రకటనలు చేస్తూ మాజీ మంత్రి కేటీఆర్ తెగ బాధపడుతున్నారని శ్రీనివాస్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చిన సంగతి, దానిని అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉందని సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందన్నారు.

ప్రజా పాలనకు అర్థం కాంగ్రెస్

ప్రజాపాలన అనే దానికి పరిపూర్ణ అర్థం కాంగ్రెస్ అని మంత్రి సురేఖ వెల్లడించారు. అన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్ పాలనలోనే జరిగిందన్నారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్న సంతోషం ప్రజల్లో స్పష్టమవుతోందన్నారు. రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ఒక్కో నియోజకవర్గంలో అలవికాని విధంగా రూ.300 కోట్లకు పైగా అభివృద్ధి పనులంటూ ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ నిధుల విషయంలో కూడా బీఆర్ఎస్ అనాలోచితంగా వ్యవహరించిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో బిల్లులు లేక సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్న సంగతి కేటీఆర్ గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ అన్నారు. ఆయనకు సర్పంచ్‌ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, యశస్వినీరెడ్డి, మురళీనాయక్ పాల్గొన్నారు.

సర్కారు లక్ష్యాలు నెరవేర్చండి..

(5వ పేజీ తరువాయి)

గుర్తుచేశారు. అందరం సమష్టి కృషితో జాతర విజయవంతంగా పూర్తి చేద్దామన్నారు. రామప్ప, లక్నవరం సరస్సుల అనుసంధానం కోసం భూసేకరణ జరిగిందన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలన నిర్బంధంలో సాగిందని, ఉద్యోగులు ఒత్తిడికి గురయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరి సంక్షేమాన్ని కోరేదని, స్వేచ్ఛగా ప్రజలకు సేవలు అందించండని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలని, నిర్లక్ష్యం ప్రదర్శించవద్దన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ఇందులో ఎలాంటి వివక్షకు తావులేదన్నారు. బీఆర్ఎస్ స్వార్థపాలన ముగిసిందని, ప్రజలు కోరుకున్న ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అభివృద్ధి ఫలాలను ఆచరణలో చూపాలని కోరారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ మహానగరాభివృద్ధి కోసం జీడబ్ల్యూఎంసీకి అధిక నిధులు కేటాయించాలని కోరారు. పశ్చిమలో కబ్జాకు గురైన చెరువులు, కుంటల పరిరక్షణ జరగాలన్నారు. అధికారులు ఈ మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికి భయపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. మడికొండ డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించాలని కోరారు. డంపింగ్ యార్డులో పొగ కారణంగా పలు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. విలీన గ్రామాల్లో సమస్యలు నెలకొన్నాయని, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల సేవలు మెరుగ్గా అందించాలని సూచించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని మూడు డివిజన్లు పరకాల నియోజకవర్గంలో ఉన్నాయని వీటి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. నిధులు కేటాయించాలని కోరారు.

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

(5వ పేజీ తరువాయి)

ఫైర్ అయ్యారు. ఎవరిని పిలవాలో.. ఎవరిని వద్దనాలో.. తమకు తెలుసని.. ఇదేం మీ ప్రభుత్వం కాదంటూ మంత్రి పొన్నం ఫైర్ అయినట్లు తెలిసింది. అంతలోనే మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పందిస్తూ కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో అధికారుల తీరుపై విచారణ జరిపిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి చెప్పినట్లు తెలిసింది. అంతటితో పరిస్థితి సద్దుమణిగింది.

సమీక్షకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల దూరం

హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డాక్టరు బండా ప్రకాశ్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజు సారయ్య, ఎంపీ పసునూరి దయాకర్‌లకు సమాచారం లేనట్లు తెలిసింది. ఈ విషయమై వారు అధికారుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

అభివృద్ధి పనులపై నజర్

▸▸ వివిధ ప్రాంతాలను సందర్శించిన మంత్రి పొంగులేటి

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), జనవరి 20: వరంగల్ నగర పర్యటనకు శనివారం వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నగరాభివృద్ధి ప్రణాళికలు, పనులను పరిశీలించారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని పెద్దపెండ్యాల కరుణాపురం జంక్షన్ వద్ద మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు తదితరులు స్వాగతించారు. అనంతరం కరుణాపురం వద్ద జంక్షన్ నిర్మాణం, స్వాగత తోరణం, రింగ్ రోడ్డు బ్రిడ్జి మీదుగా హైదరాబాద్-హనుమకొండ జాతీయ రహదారికి అనుసంధానంగా ఫ్లైఓవర్ నిర్మాణం అంశాలను శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. హైదరాబాద్ నుంచి వరంగల్‌కువెళ్లే రోడ్డు మార్గం సరిగ్గా లేదని ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయం మేరకు మంత్రులు సందర్శించారు. సంబంధించిన మ్యాప్‌ను మంత్రులకు వివరించారు. అనంతరం రోడ్డు మార్గం లోపాలను సమగ్ర వివరాలతో నివేదికను సిద్ధం చేయాలని హైవే అథారిటీ, కుడా అధికారులను మంత్రి ఆదేశించారు. వరంగల్‌కు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం ఉండే విధంగా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టరేట్‌లో సమీక్ష జరిపారు. అక్కడి నుంచి సాయంత్రం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.



హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నిర్మాణాలను మంత్రులకు వివరిస్తున్న గృహ నిర్మాణ మండలి, రామ్‌కీ ఇన్‌ఫ్రా అధికారులు

అనంతరం వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలోని రాంకీ గేటెడ్ కమ్యూనిటీలో రాంకీ నిర్మించి తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మండలికి అప్పగించిన అల్పాదాయ వర్గాల 102 గృహాల సముదాయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ నిర్మాణాల వివరాలను తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మండలి ఈఈ రాధాకృష్ణ (హైదరాబాద్), రాంకీ ఇన్‌ఫ్రా ఏజీఎం అనిల్‌లు మంత్రులు శ్రీనివాసరెడ్డి, సురేఖలకు వివరించారు. నిర్మాణాలను నాణ్యతతో సత్వరం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.



కళాకారులను ప్రోత్సహించాలి : ఆర్టీవో

శంభునిపేట, జనవరి 20 : కళాకారులను అన్ని విధాలా ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని వరంగల్ ఆర్టీవో రంగారావు అన్నారు. వరంగల్ రంగశాయిపేటకు చెందిన తెలంగాణ అంబేద్కర్ కళామండలి అధ్యక్షుడు, జాతీయ ఉత్తమ సింగర్ అవార్డు గ్రహీత వల్లందాసు ఎల్లయ్య శనివారం రవాణా శాఖ అధికారి రంగారావును ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఆర్టీవోకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఏఓ నరేందర్, కళా వెంకట్, రవీందర్, అశోక్, రాములు, కొమురయ్య, ఆంజనేయుడు పాల్గొన్నారు.



ఆర్టీవో రంగారావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న వల్లందాసు ఎల్లయ్య



బొడ్రాయి వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కొండా మురళీధర్‌రావు

బొడ్రాయి ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించాలి

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

శంభునిపేట, జనవరి 20 : రంగశాయిపేటలో చేపట్టిన బొడ్రాయి ప్రతిష్ఠాపనను వైభవంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. రంగశాయిపేట యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో శనివారం కొండా మురళీధర్‌రావును కలిశారు. ఈ సందర్భంగా బొడ్రాయి ఉత్సవాల వాల్ పోస్టర్‌ను కొండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌వైఎఫ్ బాధ్యులు పాల్గొన్నారు.

ఐక్యతను చాటుదాం....

బొడ్రాయి ప్రతిష్ఠాపన ద్వారా రంగశాయిపేట ఐక్యతను చాటుదామని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనపూర్ణచందర్, ఉత్సవ కన్వీనర్‌లు కొల్లూరి యోగానంద్, కేడల జనార్దన్, గుండు పూర్ణచందర్‌లు అన్నారు. రంగశాయిపేటలో బొడ్రాయి ప్రతిష్ఠాపనలో భాగంగా ఆర్‌వైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం రంగశాయిపేటలోని కాంక్ష ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ముఖ్యమైన విభాగాలను కన్వీనర్‌లను ఎన్నుకున్నారు. ఉత్సవాల నిర్వహణ కొరకు బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యాచరణ కమిటీ కన్వీనర్‌గా కొల్లూరి యోగానంద్, పర్యవేక్షణ కమిటీ కన్వీనర్‌గా కేడల జనార్దన్, సమన్వయ కమిటీ కన్వీనర్‌గా గుండు పూర్ణచందర్‌లను ఎన్నుకున్నారు.

భూపాలపల్లి టు తిరుపతి

పాదయాత్ర చేపట్టిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి



పాదయాత్రగా వెళ్తున్న గండ్ర జ్యోతి

కృష్ణకాలనీ (భూపాలపల్లి), జనవరి 20: భూపాలపల్లి జిల్లా గండ్ర జ్యోతి పాదయాత్ర చేపట్టారు. జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్ ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి శనివారం బయల్దేరారు. ముందుగా ఆలయంలో తన భర్త, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పలువురు భక్తులతో కలిసి పాదయాత్రగా తిరుపతికి బయల్దేరారు. బీఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్ధు, కొత్త హరిబాబు, జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డితోపాటు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, పోల్సాని లక్ష్మీనర్సింహరావు, పిల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

సంగెంలో 22న 'విద్యుత్' సదస్సు

సంగెం, జనవరి 20 : మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో వినియోగదారుల సమస్యలు పరిష్కరించడానికి 22న విద్యుత్తు వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు శనివారం నిర్వాహకులు తెలిపారు. నెలవారీగా వచ్చే బిల్లులు, లైన్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలతోపాటు పారిశ్రామిక వినియోగదారుల సమస్యలు, గృహ వినియోగ సమస్యలు, లోఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంగెం, గీసుకొండ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కాపులకనుపర్తి స్టేషన్ ఏడీ నరసింహరావు వివరించారు. సదస్సుకు సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ కె.తిరుమలరావు, ఫైనాన్స్ సభ్యుడు చరణ్‌దాస్, ఇండిపెండెంట్ సభ్యుడు నరేందర్ పాల్గొంటారని తెలిపారు.

'స్మార్ట్' మాయలో పడొద్దు...

- మితిమీరుతున్న స్మార్ట్ ఫోన్ వాడకం
- ఇంటర్నెట్‌కి అతుక్కుపోతున్న నెటిజన్లు
- విద్యార్థులు విలువైన సమయం కోల్పోవద్దు..
- రేడియేషన్‌తో ఆరోగ్య సమస్యలు

కరీమాబాద్, జనవరి 20: పల్లె నుంచి పట్టణాల ఎవరి చేతిలో చూసినా స్మార్ట్ ఫోన్ కనిపిస్తోంది. అంతా స్మార్ట్ యుగం అయిపోయింది. స్మార్ట్ ఫోన్ వాడలేని వారిని నామూషీగా చూసే రోజులు వచ్చాయి. ఫోన్ల మాయలో పడి యువత తమ విలువైన సమయాన్ని కోల్పోవడమే కాక, రేడియేషన్ కారణంగా అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. ఎక్కువ సమయం స్మార్ట్ ఫోన్ వాడటంతో కంటి చూపు సమస్యలను ఎదుర్కొంటున్నారు. మరో నెల రోజుల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు కూడా ప్రారంభంకానున్నాయి. కానీ ఫోన్ల మాయలో పడిన విద్యార్థులు పుస్తకాలకు దూరమవుతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

అవసరానికి మించి వాడితే అనర్థమే..

స్మార్ట్ ఫోన్‌లు, ఇంటర్నెట్ అవసరానికి మించి వాడితే అనర్థాలేనని మేధావులు పేర్కొంటున్నారు. రెండేళ్ల క్రితం కరోనా విజృంభించి లాక్‌డౌన్ చేసిన సమయంలో ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహించడంతో ప్రతీ ఒక్క విద్యార్థి చేతికి ఫోన్ ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో తెలియని వాళ్లకి కూడా ఫోన్ వాడకం గురించి తెలియజేయాల్సి వచ్చింది. ఆ తరువాత పరిస్థితి సద్దుమణిగినప్పటికీ స్మార్ట్ ఫోన్ల వాడకం మాత్రం తగ్గలేదు. అవసరం ఉన్నా లేకపోయిన స్మార్ట్ ఫోన్ బారినపడి విలువలైన సమయాన్ని కోల్పోవద్దని నిపుణులు సూచిస్తున్నారు.



నగరంలోని ఓ సెంటర్‌లో స్మార్ట్ ఫోన్‌లో మునిగిపోయిన యువకులు

ఇంటర్నెట్‌కు బానిసలు కావద్దు..

ఈ మధ్య కాలంలో 4జీ, 5జీ రూపంలో ఇంటర్నెట్ సేవలు అందుబాటులో వచ్చాయి. దీంతో స్మార్ట్ ఫోన్‌ల వాడకానికి రెక్కలొచ్చినట్లయింది. స్మార్ట్ ఫోన్ దానికి తోడు ఇంటర్నెట్ తోడైతే ఇక చాలా మంది యువత ఇంటర్నెట్ వాడకంతో రకరకాల గేమ్స్ ఆడటం మొదలుపెట్టి క్రమేపీ ఆ గేమ్స్‌కి బానిసలుగా మారి మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. అంతేకాకుండా యువత ఫోన్‌లు వాడుతుండటంతో సైబర్ నేరగాళ్లు వేస్తున్న ఉచ్చులో పడి లక్షల రూపాయలు పోగొట్టుకున్న బాధితులు కూడా ఉన్నారు. అప్రమత్తంగా లేకుండా స్మార్ట్ ఫోన్ వినియోగిస్తే అనర్థాలే ఉంటాయనే విషయాన్ని గుర్తుంచుకుని అవసరానికి మాత్రమే ఫోన్ వాడుకోవడం ఉత్తమం.

విద్యార్థులు విలువైన సమయాన్ని కోల్పోవద్దు..

పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సమయం ఆసన్నమైంది. మరో నెల రోజుల్లో పరీక్షలుఉన్నాయి. ఇలాంటి సమయంలో విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌ల మాయలో పడి తమ విలువైన సమయాన్ని కోల్పోవద్దని విద్యారంగ నిపుణులు సూచిస్తున్నారు. ఒక్కసారి స్మార్ట్ ఫోన్ పట్టుకుంటే అది వేరే ప్రపంచంలోకి తీసుకెళ్లి కట్టి పడేస్తుంది. ఎంతసేపు ఆ ప్రపంచంలో ఉంటామో సమయం కూడా తెలియనీవదు. కాబట్టి పరీక్షల సమయంలో పుస్తకాలు పట్టుకోవడం మినహా స్మార్ట్ ఫోన్ జోలికి పోకుండా ఉండటం చాలా మంచిదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

తాళ్లపెల్లి నర్సయ్య సేవలు మరువలేనివి

మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎంపీ వినోద్ కుమార్



తాళ్లపెల్లి నర్సయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎర్రబెల్లి, వినోద్ కుమార్

రాయపర్తి, జనవరి 20 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాళ్లపెల్లి నర్సయ్య సేవలు మరువలేనివని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌లు తెలిపారు. శనివారం మండలంలోని శివరామపురం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో తాళ్లపెల్లి నర్సయ్య స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీలకతీతంగా పనిచేసి, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం తపన పడ్డాడని తెలిపారు. ఇండ్ల స్థలాలు కావాలని, పేదలకు ఇండ్లు కట్టించాలని పోరాటం చేశాడన్నారు. మొరిపిరాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడన్నారు. చనిపోయే స్థితిలో కూడా ప్రజల కోసం పోరాటం చేశాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించాడని, మాజీ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసి అందరినీ సంఘటితం చేశాడన్నారు. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన వ్యక్తులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంలో ఉన్నా, లేకపోయినా ప్రజల కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శోభారాణి

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

గీసుగొండ, జనవరి 20: చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సఖీ లీగల్‌సెల్ అడ్వకేట్ శోభారాణి అన్నారు. ధర్మారం హైస్కూల్లో పోక్సో, మహిళా రక్షణ, నిర్భయ, గృహహింస చట్టాలపై అవగాహన సదస్సును సఖీ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ, శిశు రక్షణ కోసం సఖీ కేంద్రాలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం సఖీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సఖి కౌన్సిలర్ నూర్జహాన్, హెచ్ఎం సాంబయ్య ఎస్ఎంసీ కో ఆప్షన్ మెంబర్ శ్రీకాంత్, పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

శంభునిపేట, జనవరి 20 : అయోధ్య రామమందిరంలో 22న బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా రంగశాయిపేటలోని ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు శనివారం రామాలయంలో పూజారి తిరుమల శ్రీధరాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఆలయంలో కొల్లూరి రిషినంద్ ట్రస్టు ఆధ్వర్యంలో భజన, సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లును చేస్తున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, ఆలయ ఫౌండర్ ట్రస్టీ పులిగిళ్ల వెంకట రామవెంకట శాస్త్రి, ఆలయ ఉత్సవ చైర్మన్ వలుపదాసు కృష్ణ, జమున, కొడిపాక స్వరూప, కొడిపాక రమ పాల్గొన్నారు.

● రంగశాయిపేటలోని ప్రాచీన రంగనాయకులు ఆలయన్ని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనపూర్ణచందర్ పర్యవేక్షించి ఆలయంలోని పరిసరాలను శుభ్రం చేయించారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఇటికాల అశోక్, దామెరకొండ కర్ణాకర్, కేడల చంద్రశేఖర్, నరసింహరాములు, సాంబయ్య, బాబురావు, మల్లేశం, సోమలక్ష్మీ, హేమలత, కల్పన, లావణ్య, కిరణ్మయి పాల్గొన్నారు.



రంగనాథ ఆలయంలో ఏర్పాట్లును పరిశీలించిన నిర్వాహకులు

పశు వైద్య కళాశాల

అసోసియేట్ డీన్‌గా ఎంఎస్ రెడ్డి

మామునూరు, జనవరి 20 : మామునూరు పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్‌గా శనివారం డాక్టర్ ఎంఎస్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అసోసియేట్ డీన్‌గా పని చేసిన డాక్టర్ పురుషోత్తం హైదరాబాద్ పీవీ నర్సింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయంకు బదిలీపై వెళ్లారు. దీనితో ఇక్కడే పని చేసే ఎంఎస్‌రెడ్డిని డీన్‌గా నియమించారు.



పురుషోత్తం నుంచి అసోసియేట్ డీన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంఎస్‌రెడ్డి

బాలికల విద్యను ప్రోత్సహించాలి

సంగెం, జనవరి 20 : సమాజంలో బాలికల విద్యను ప్రతీ ఒక్కరు ప్రోత్సహించాలని రిటైర్డ్ వీసీ వంగాల గోపాల్‌రెడ్డి అన్నారు. సంగెం మండలం కాపులకనపర్తిలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో శనివారం లయన్ రామచంద్రరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్స్, స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అధ్యక్షతన జరిగిన సమావేశానికి గోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాలురతో సమానంగా బాలికల విద్యను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో హనుమకొండ లయన్స్ క్లబ్ రిలీజియన్ చైర్మన్ సుభాష్, క్లబ్ మెంబర్స్ సల్సరాజుద్దిన్, రమాణారెడ్డి, మహేందర్‌రెడ్డి, వినోద్, ఆనంద్, కమల, రాజన్న, వెంటేశ్వర్లు, పద్మజ, కవిత, స్వప్నకుమారి, కరుణాకుమారి, రాజేశ్వరరావు, కాంతారావు, అశోక్ పాల్గొన్నారు.



బాలికలకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న గోపాల్‌రెడ్డి

ఉద్యోగ సంఘ నాయకులు పదువుల కోసం పాకులాడొద్దు

చెన్నారావుపేట, జనవరి 20 : ఉద్యోగ సంఘ నాయకులు రాజకీయ పదువుల కోసం పాకులాడొద్దని టీపీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి దేవేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొందరు ఉపాధ్యాయ సంఘ నాయకులు రాజకీయ ఎంఎల్‌సీ పదవుల కోసం, రాజకీయ పార్టీలో నామినేట్ పదవుల కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి రాజకీయ పదువుల కోసం ఆశ పడటం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉపాధ్యాయ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, భాష పండిట్‌లు, పీఈటీలు, మోడల్ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. అదే విధంగా పాఠశాలల్లో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించని పక్షంలో ప్రభుత్వంపై నమ్మకం పోతుందని పేర్కొన్నారు.

రేపు శ్రీరాముడి శోభాయాత్ర

గిర్మాజిపేట, జనవరి 20: ఈనెల 22న అయోధ్య రామజన్మ భూమిలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఆ రోజు మధ్యాహ్నం నగరంలో శ్రీగోవిందరాజస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే ఈ శోభాయాత్ర పోస్టర్‌ను శనివారం శ్రీగోవిందరాజస్వామి దేవాలయం మెట్ల మార్గంలో ఆలయ అర్చకులతో కలిసి ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి ఆవిష్కరించారు. సోమవారం మధ్యాహ్నం శోభాయాత్ర ప్రారంభం అవుతుందని శ్రీనివాస స్వామి పేర్కొన్నారు. గుట్టనుంచి రైల్వేస్టేషన్ రోడ్డు, వరంగల్ ప్రధాన తపాలా కార్యాలయం సెంటర్, ఆకారపు శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయం, వరంగల్ చౌరస్తా, జెపీఎన్ రోడ్డు, శ్రీదుర్గేశ్వర దేవాలయం, పిన్నావారి వీధి,ఎల్లమ్మ బజార్, బొడ్రాయి మీదుగా తిరిగి శ్రీగోవిందరాజస్వామి ఉత్సవ మూర్తుల ఆలయం వద్దకు చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో అర్చకులు లక్ష్మణస్వామి, క్రాంతికుమార్ స్వామి, కృష్ణమూర్తి స్వామి, ఆలయ అభివృద్ధి దాత మరిపెల్లి సంజీవరావు, భక్తులు రాపాక ఉపేందర్, బండా శ్రీనివాస్, పూర్ణచంద్ర చౌదరి,బందెల శ్రీనివాస్ పాల్గొన్నారు.



శోభాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సిద్ధార్థ విద్యార్థి

చెన్నారావుపేట, జనవరి 20 : మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న మాలోతు తరుణ్‌కుమార్ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం అండెం కర్ణాకర్ రెడ్డి శనివారం తెలిపారు. గత నెలలో జిల్లా స్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జూనియర్ విభాగంలో 5 అంశాలను, సీనియర్ విభాగంలో ఐదు అంశాలను ప్రదర్శించారన్నారు. సీనియర్ విభాగంలో మాలోతు అరుణ్‌కుమార్, గైడ్ టీచర్ దామెర గణేష్ సహాయంలో మేష్ నెట్ వర్క్ టోపాలజీ అనే ఎగ్జిబిట్‌ను ప్రదర్శించగా రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడన్నారు. ఈ సందర్భంగా విద్యార్థితో పాటు గైడ్ టీచర్‌ను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, మేడి రమేష్ గౌడ్, వల్లా వేణు, కృష్ణమోహన్, జగదీశ్వర్, బాలరాజు, చైనాల రాజు, వెంకటేశ్వర్లు, నవీన్, వీరాచారి, పొన్న రమేష్, అరే రాజు, నామాల సృజన, పద్మ, బొజ్జ స్వప్న, కవిత, స్రవంతి, దివ్యజ్యోతి, రోజా, సంధ్య శైలజ, సునితలతో పాటు పలువురు అభినందించారు.



ఎగ్జిబిట్స్‌తో తరుణ్‌కుమార్

ఎస్ఎంసీ ఎన్నికలకు వేళాయే

(5వ పేజీ తరువాయి)

కమిటీను ఎన్నుకుంటారు.

అభివృద్ధి కోసమే ఎస్ఎంసీ...

పాఠశాలల అభివృద్ధి, నిర్వహణలో భాగస్వాముల వుతూ కమిటీ పాఠశాలను నిరంతరం పర్యవేక్షిస్తుంది. రెండు నెలలకోసారి ఎస్ఎంసీ కమిటీ సమావేశం నిర్వహించి విద్యా విషయక అంశాలతోపాటు పాఠశాల నిర్వహణ సంబంధిత అంశాలను చర్చిస్తారు. పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలను తీసుకోవడం, మధ్యాహ్న భోజన తీరును పర్యవేక్షిస్తారు. పాఠశాల అభివృద్ధి కోసం దాతల సహకారం తీసుకుంటూ పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారు.

ఎస్ఎంసీల బాధ్యతలు ఇవే...

పాఠశాల పనితీరును పరిశీలించి, అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి సిఫారసు చేస్తారు. పాఠశాలకు అందుతున్న నిధుల వినియోగాన్ని పర్యవేక్షిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల గైర్హాజరుపై శ్రద్ధ చూపి గైర్హాజరు తగ్గించేందుకు కృషి చేస్తారు. ఉపాధ్యాయుల హాజరు, బోధన, బోధనేతర సిబ్బంది అందుబాటుపై సమీక్షలు నిర్వహించి ప్రర్యవేక్షిస్తారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, నాణ్యత ప్రమాణాలను పరిశీలించి పర్యవేక్షిస్తారు. పాఠశాల వార్షిక ఆదాయ, ఖర్చు వివరాలను రూపొం దిస్తారు. పాఠశాలల అభివృద్ధి కోసం అవసరమయ్యే అన్ని చర్యల్లో భాగస్వాములు అవుతారు.

ఎన్నికల విధానం ఇదే...

తరగతిలో ఆరుగురు విద్యార్థులకంటే ఎక్కువ ఉంటేనే ఆ తరగతి నుంచి తల్లిదండ్రులను ఎంపిక చేస్తారు. అంతకంటే తక్కువగా ఉంటే ఆ తర్వాత తరగతిలో కలిపి ఎంపిక చేస్తారు. ప్రతీ తరగతి నుంచి ముగ్గురు తల్లిదండ్రుల చొప్పున ఎంపిక చేస్తారు. జనరల్ నుంచి ఒక్కరు, బీసీ నుంచి ఒక్కరు, ఎస్సీ, ఎస్టీల నుంచి ఒక్కరు చొప్పున ముగ్గురు సభ్యులను ఎంపిక చేస్తారు. ఎన్నికల కోసం సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. ఎన్నికలు నిర్వహించడానికి 50శాతం మంది తల్లిదండ్రులు(కోరం) హాజరుకావాలి.

చేతులెత్తే విధానంలో ఎన్నికలు నిర్వహిస్తారు. అన్ని తరగతుల నుంచి ఎన్నికైన సభ్యులు వారిలో నుంచి ఒక్కరిని చైర్మన్‌గా, మరొకరిని వైస్ చైర్మన్‌గా ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ ఇద్దరిలో ఒకరు బీసీల నుంచి మరొకరిని ఎస్సీ, ఎస్టీల నుంచి ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఇద్దరిలో ఒక్కరు మహిళను ఎన్నుకోవాల్సి ఉంటుంది. కమిటీలో అధ్యక్షుడిగా చైర్మన్, ఉపాధ్యక్షుడి వైస్ చైర్మన్, మెంబర్ కన్వీనర్‌గా ఎక్స్‌అఫీషియో సభ్యుడు(స్థానిక కార్పొరేటర్, కౌన్సిలర్, వార్డు మెంబరు), ఎన్నుకోబడిన సభ్యులు, కోఆప్టెడ్ మెంబర్స్, ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక సంస్థల చైర్మన్‌లు ఉంటారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



సురేష్ (ఫైల్)

గిర్మాజిపేట, జనవరి 20 : వరంగల్ ఖమ్మం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద మెడికేర్ ఆస్పత్రి సమీపంలో శనివారం రైలు కిందపడి శ్రీరాముల సురేష్ (45) ఆత్మహత్య చేసుకున్నట్లు వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ తెలిపారు. జనగామ జిల్లా జఫర్‌ఘడ్ మండలం తిడుగు గ్రామానికి చెందిన అవివాహితుడై సురేష్ తల్లి, సోదరుడుతో కలిసి మెడికేర్ ఆస్పత్రి సమీపంలోని బీఆర్ నగర్‌లో గుడిసె వేసుకుని ఉంటున్నట్లు సీఐ తెలిపారు. ఉర్సు బొడ్రాయి సమీపంలో సెలూన్ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్న సురేష్‌కు అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ తెలిపారు. మృతుడి వద్ద లభించిన సెల్ ఫోన్ ఆధారంగా సురేష్‌గా గుర్తించి అతడి సోదరుడికి సమాచారం ఇచ్చి మృతదేహాన్ని మార్చురికి తరలించినట్టు పేర్కొన్నారు. హెడ్‌కానిస్టేబుల్ పి.రాజు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం

మట్టెవాడ, జనవరి 20: వరంగల్ సుందరయ్యనగర్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ పడిగిద్దె రాములు ఇటీవల మృతి చెందారు. శనివారం 14వ డివిజన్ సుందరయ్య నగర్‌లో మృతుడి కుటుంబానికి మార్కెట్ ఆటో యూనియన్ అధ్యక్షుడు దుప్పెటి శ్రీను, నాయకుడు అడుప మహేశ్‌లు రూ. 10వేల ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు హనుమకొండ కుమార్, కృష్ణ, శ్యామ్, ఆకుల శ్రీధర్, కన్నా, పాషా పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న యూనియన్ నాయకులు

ధర్మారంలో బాధిత కుటుంబానికి..

గీసుగొండ, జనవరి 20: గ్రేటర్ పరిధిలోని 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన మాదారపు వేణుమాధవ్ అతని కుమారుడు క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్ వరంగల్‌లోని హాస్పిటల్‌లో శనివారం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందచేశారు.

వనదేవతలకు ముందస్తు మొక్కులు

మేడారానికి భారీగా తరలివచ్చిన భక్తులు

మేడారం, జనవరి 20 : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారానికి భక్తులు శనివారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఫిబ్రవరి నుంచి నాలుగు రోజులపాటు మహా జాతర జరగనున్న నేపథ్యంలో వన దేవతలు సమ్మక్క, సారలమ్మలను ముందస్తుగా దర్శించుకున్నారు. దూర ప్రాంతాల నుంచి సైతం కుటుంబ సమేతంగా మేడారం చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ముందుగా జంపన్నవాగులో స్నానాలు ఆచరించారు. కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించారు. అనంతరం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజుల గద్దెలను దర్శించుకున్నారు. పూలు, పండ్లు, పసుపు కుంకుమ, చీరె సారె, కొబ్బరికాయలు, బెల్లం(బంగారం)తో మొక్కులు చెల్లించుకున్నారు. చల్లగా చూడాలని తల్లులతను వేడుకున్నారు. మొక్కుకున్నారు. సుమారు 20వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారని ఈవో రాజేంద్రం తెలిపారు.



వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL ఆదివారం 21 జనవరి 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

పర్వతగిరి, జనవరి 20 : బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ పర్వతగిరి మేనేజర్ వినిత అన్నారు. శనివారం మండలంలోని చౌటపెల్లి సొసైటీ పరిధిలో ఏను గల్లు, శ్రీనగర్, చౌటపెల్లి గ్రామాలు, పర్వతగిరి సొసైటీ పరిధి లో అన్నారంషరీఫ్, రావూరు, కల్లెడ గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్య త అవగాహన సదస్సులను నిర్వహించారు. ఆమె మాట్లాడు తూ రైతులు, వ్యాపారులు, ప్రజలు పొదుపులను చేసుకుంటూ బ్యాంకు అందించే వ్యవసాయ రుణాల, ఇతర సబ్సిడీ రుణాల తో ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అం దించే రుణాలు, బీమా సౌకర్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీల చైర్మన్లు గొర్రె దేవేందర్, మోటపోతుల మనోజ్‌గౌడ్, సూపర్‌వైజర్ సుధాకరాచారి, సీఈవో సురేష్, సిబ్బంది వెంకట్, సాయి కుమార్ పాల్గొన్నారు.

తాళ్లపెల్లి నర్సయ్య సేవలు మరువలేనివి

• మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎంపీ వినోద్ కుమార్



నర్సయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎంపీ వినోద్ కుమార్

రాయపర్తి, జనవరి 20 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాళ్లపెల్లి నర్సయ్య సేవలు మరువలేనివని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌లు తెలిపారు. శనివారం మండలంలోని శివరామపురం ఆర్అండ్ఆర్ కాలనీలో తాళ్లపెల్లి నర్సయ్య స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీలకతీతంగా పనిచేసి, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం తపన పడ్డాడని తెలిపారు. ఇండ్ల స్థలాలు కావాలని, పేదలకు ఇండ్లు కట్టించాలని పోరాటం చేశాడన్నారు. మొరిపిరాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడన్నారు. చనిపోయే స్థితిలో కూడా ప్రజల కోసం పోరాటం చేశాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించాడని, మాజీ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసి అందరినీ సంఘటితం చేశాడన్నారు. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన వ్యక్తులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంలో ఉన్నా, లేకపోయినా ప్రజల కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సిద్దార్థ విద్యార్థి



ఎగ్జిబిట్స్‌తో తరుణ్‌కుమార్

చెన్నారావుపేట, జనవరి 20 : మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న మాలోతు తరుణ్‌కుమార్ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయ్యిర్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం అండెం కర్ణాకర్ రెడ్డి శనివారం తెలిపారు. గత నెలలో జిల్లా స్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జూనియర్ విభాగంలో 5 అంశాలను, సీనియర్ విభాగంలో ఐదు అంశాలను ప్రదర్శించారన్నారు. సీనియర్ విభాగంలో మాలోతు అరుణ్‌కుమార్‌గైడ్ టీచర్ దామెర గణేష్ సహాయంలో మేష్ నెట్ వర్క్ టోపాలజీ అనే ఎగ్జిబిట్‌ను ప్రదర్శించగా రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడన్నారు. ఈ సందర్భంగా విద్యార్థితోపాటు గైడ్ టీచర్‌ను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, మేడి రమేష్ గౌడ్, వల్లా వేణు, కృష్ణమోహన్, జగదీశ్వర్, బాలరాజు, వైనాల రాజు, వెంకటేశ్వర్లు, పలువురు అభినందించారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



కుట్టు శిక్షణశిబిరాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ అరుణ్‌జ్యోతి

వర్ధన్నపేటరూరల్, జనవరి 20: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించాలని కృషి విజ్ఞాన శాస్త్ర పరిశోధకులు డాక్టర్ అరుణ్‌జ్యోతి సూచించారు. శనివారం మండలంలోని నల్లబెల్లిలో కేవీకే ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మహిళలు శిక్షణలో తయారు చేస్తున్న సెల్ఫోన్ పౌచులు, చేతి తొడుగులు, సంచులు, క్లాత్ బ్యాగుల తయారీని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్లాస్టిక్ నివారణతో క్లాత్ బ్యాగులు ఎంతగానో వాడుకలోకి వచ్చాయన్నారు. దీంతో వాటి డిమాండ్ పెరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యం దేవేంద్ర సంపత్, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, జడ్పీఎస్ఎస్ స్కూల్ హెచ్ఎం రమేష్,ప్రగతి యువజన సంఘం సభ్యులుదిలీప్, సిద్ధు, సందీప్, అనిల్ పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



దుగ్గొండి హై స్కూల్‌లో మాట్లాడుతున్న డీఈవో

దుగ్గొండి, జనవరి 20 : పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమష్టి కృషిచేయాలని డీఈవో డి.వాసంతి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పేరెంట్స్ సమావేశం నిర్వహించగా డీఈవో పాల్గొని మాట్లాడారు. బాలబాలికల హాజరు శాతం పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. సమాన దృష్టితో బాలబాలికలను చూడాలని, బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలన్నారు. బాల్య వివాహాలను నివారణ చేయాలని, సరియైన పరిపక్వతలేని కారణంగా బాల్య వివాహాల ప్రభావంతో జన్మించే పిల్లలు మానసిక శారీరక అంగవైల్యంతో జన్మిస్తారన్నారు. సమాజంలో ఉండే ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకొని బాల్య వివాహాలు లేకుండా చేయాలన్నారు. పేరెంట్స్ సమావేశాలకు ఎక్కువ సంఖ్యలో తల్లిదండ్రులు హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు. 6వ తరగతి సందర్శించి విద్యార్థుల నోట్ బుక్స్ తనిఖీ చేశారు. ఆనంతరం పాఠశాల రికార్డులు, విద్యార్థుల ప్రగతి రికార్డులు తనిఖీచేసి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామస్వామి, ఉపాధ్యాయులు మహేశ్, అజీజ్, సంధ్యారాణి, జుమ్మిలాల్, వీరభద్రయ్య, జనార్ధన్, రజిని, ఫాతిమా, కరుణ, సుశీలలు పాల్గొన్నారు.

నేడు పీఆర్ నాల్గో తరగతి ఉద్యోగ సంఘం ఎన్నికలు

నర్సంపేట, జనవరి 20 : పట్టణంలోని మిషన్ భగీరథ డివిజన్ కార్యాలయంలో ఈ నెల 21న నాల్గో తరగతి ఉద్యోగ సంఘం నర్సంపేట సమితి ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ సమితి అధ్యక్షుడు కుమారస్వామి తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ నర్సంపేట సమితికి అధ్యక్షులు, అసోసియేట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, సహాయ కార్యదర్శి, రెండు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఈ నెల 21న ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు నామినేషన్ స్వీకరణ, ఉదయం 11.30 గంటల నుంచి మధ్నాహ్నం 1గంట వరకు ఉపసంహరణ, మధ్యాహ్నం 1గంట నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికల కార్యక్రమం కొనసాగుతుందన్నారు.సాయంత్రం 4గంటలకు ఎన్నికైన వారిపేర్లను ప్రకటిస్తామన్నారు. ఈ ఎన్నికలో సంఘం జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు ఎల్.సంతోష్, అడహక్ కమిటీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌కె.బోలేషావలి. అడహక్‌కమిటీ కోశాధికారి కుమారస్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా ఖాజాపాషా వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగ సంఘ నాయకులు రాజకీయ పదువుల కోసం పాకులాడొద్దు

• టీపీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి దేవేందర్

చెన్నారావుపేట, జనవరి 20 : ఉద్యోగ సంఘ నాయకులు రాజకీయ పదవుల కోసం పాకులాడొద్దని టీపీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి దేవేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొందరు ఉపాధ్యాయ సంఘ నాయకులు రాజకీయ ఎంఎల్‌సీ పదవుల కోసం, రాజకీయ పార్టీలో నామినేట్ పదవుల కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి రాజకీయ పదువుల కోసం ఆశ పడటం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉపాధ్యాయ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, భాష పండిట్‌లు, పీఈటీలు, మోడల్ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించని పక్షంలో ప్రభుత్వంపై నమ్మకం పోతుందని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు

• నోడల్ అధికారిగా జీపీ కార్యదర్శులు
• తొమ్మిది అంశాలతో ప్రణాళికలు సిద్ధం
• ఆరోగ్యం, నీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ



బండౌతపురం గ్రామపంచాయతీ కార్యాలయం

వర్ధన్నపేట రూరల్, జనవరి 20 : జాతీయ స్థాయి ప్రజా ప్రణాళిక కార్యక్రమం కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రతీ పల్లెలో చేపట్టే అభివృద్ధి పనులను గ్రామ సభలో ఆమోదించాలని జిల్లా పంచాయతీ అధికారిణి కల్పన వరంగల్ జిల్లాలోని అన్ని గ్రామాలకు మార్గదర్శకాలు జారీ చేసి, ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళికల పేరిట గ్రామసభలు నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 15వ ఆర్థిక సంఘంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందుకు ప్రత్యేక ప్రణాళిక అవసరం ఉంటుంది. గ్రామాల్లో ఎలాంటి పనులు కావాలి, వాటికి నిధులఅంచనాను రూపొందించుకోవాలి. అన్ని శాఖల అధికారుల సహకారం ఉండాలి. దీనికోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు. ఈ నెల 31 నాటికి అధికారులు గ్రామ సభలో రూపొందించిన అంశాలను ఈ గ్రామ్ స్వరాజ్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

• **ప్రణాళికలో ప్రవేశపెట్టిన తొమ్మిది అంశాలు**

1. పేదరికం లేకుండా మెరుగైన జీవనోపాధి
2. గ్రామంలో అందరూ ఆరోగ్యవంతులుగా ఉండడం
3. బాలల స్నేహపూర్వకం
4. పంచాయతీలకు సరిపడా నీరు
5. పచ్చదనం - పరిశుభ్రత
6. స్వయం సమృద్ధి
7. మౌలిక సదుపాయాల కల్పన
8. సామాజిక భద్రత
9. మహిళ సాధికారత పంచాయతీలో సుపరిపాలన అంశాలు రూపొందించారు.

• **మండలంలో ఇలా...**

గ్రామ పంచాయతీలకు అవసరమైన ఏవైనా రెండు అంశాలు తీసుకొని వాటికి ప్రత్యేకంగా బడ్జెట్ రూపొందించుకోవాలి. వర్ధన్నపేట మండలంలో 18 గ్రామాలు ఉండగా, అన్ని గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలో ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఎక్కువశాతం బాలల స్నేహ పూర్వకం, ఆరోగ్య పంచాయతీలు, పంచాయతీలకు సరిపడా నీరుపై ప్రత్యేక దృష్టి సారించారు. దీని గ్రామాలకు సూపర్‌వైజింగ్ ఆఫీసర్లను నియమించు కున్నారు. ఎంపీడీవో, ఈసీ, ఏపీవోలు పలు గ్రామాలకు ఆఫీసర్లుగా వ్యవహరిస్తున్నారు.

• అలాగే బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (బీపీడీపీ)కు ఎంపీడీవో నోడల్ అధికారిగా ఉంటారు. వీరు మండల స్థాయిలో అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలి. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ నిధులు కేటాయించాలి. జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(డీపీడీపీ)కు జడ్పీ సీఈవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. వారు కూడా జిల్లా స్థాయిలో ప్రణాళిక సిద్ధం చేయాలి. ఫిబ్రవరి 7లోపు జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించి ప్రణాళిక ఆమోదించి అదే నెల 10వ తేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి.

• **గ్రామ సభలు కొనసాగుతున్నాయి**

కల్పన, డీపీవో, వరంగల్

జిల్లాలోని ఆయా గ్రామాల్లో గ్రామ అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభలు కొనసాగుతున్నాయి. గ్రామస్థుల సమక్షంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వారి గ్రామాలకి కావాల్సిన వసతులపై చర్చించి ఆమోదం తెలుపుతారు. అనంతరం మండల, జిల్లా స్థాయికి వచ్చిన తర్వాత దశల వారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాం.

వనదేవతలకు ముందస్తు మొక్కులు

• మేడారానికి భారీగా తరలివచ్చిన భక్తులు



వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

మేడారం, జనవరి 20 : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారానికి భక్తులు శనివారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఫిబ్రవరి నుంచి నాలుగు రోజులపాటు మహాజాతర జరగనున్న నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను ముందస్తుగా దర్శించుకున్నారు. దూర ప్రాంతాల నుంచి సైతం కుటుంబ సమేతంగా మేడారం చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా జంపన్న వాగులో స్నానాలు ఆచరించారు. కల్యాణకట్టల్లో తలనీలాలు సమర్పించారు. అనంత రం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజుల గద్దెలను దర్శించుకున్నారు. పూలు, పండ్లు, పసుపు కుంకుమ, చీరె సారె, కొబ్బరికాయలు, బెల్లం (బంగారం)తో మొక్కులు చెల్లించుకున్నారు. చల్లగా చూడాలని తల్లులతను వేడుకున్నారు. మొక్కుకున్నారు. సుమారు 20వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారని ఈవో రాజేంద్రం తెలిపారు.



విరాళం అందిస్తున్న రాజు

ఆలయ నిర్మాణానికి విరాళం

పర్వతగిరి, జనవరి 20 : మండలంలోని వడ్లకొండలో నూతనంగా నిర్మిస్తున్న రంగనాయకస్వామి ఆలయ నిర్మాణానికిగాను శనివారం గ్రామానికి చెందిన అలుగునూరి ఎల్లయ్య-సరోజన దంపతుల కుమారుడు అలుగునూరి రాజు-అనిత దంపతులు రూ.50,116 విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అమడగాని రాజుయాదవ్, స్వామిరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సారయ్య మృతి తీరని లోటు

• బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి

నల్లబెల్లి, జనవరి 20 : మండలంలోని రుద్రగూడెం మాజీ సర్పంచ్ కక్కేర్ల సారయ్య మృతి తీరనిలోటని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు. శనివారం రుద్రగూడెంనకు చెందిన మాజీ సర్పంచ్ కక్కేర్ల సారయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ నాయకులు రుద్రగూడెంనకు చేరుకొని సారయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళ్ళులర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆర్థికసాయం అందించారు.నాయకులు కక్కేర్ల శ్రీనివాస్, పాలెపు రాజేశ్వర్‌రావు, గందె శ్రీనివాస్ గుప్తా, మాల్లాడి సాంబరెడ్డి, కొత్తపల్లి కోటిలింగాచారి, ఇంగ్లీ శివాజీ, నూటెంకి సూరయ్య, అంబరకొండ రాజు, గన్నరం అఖిల్, అనిశెట్టి వినోద్ తదితరులు ఉన్నారు.

పట్టభద్రుల ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలి

• దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి సాంబయ్య

నల్లబెల్లి, జనవరి 20 : వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఓటు కోసం అర్హులైన గ్రాడ్యుయేట్స్ దరఖాస్తు చేసుకోవాలని దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి భట్టు సాంబయ్య అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో సాంబయ్య మాట్లాడుతూ.. 2020 మార్చి సంవత్సరంలోపు డిగ్రీ పూర్తి చేసిన గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటు హక్కు కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఫిబ్రవరి 6వ తారీఖు లోపు అప్లై చేసుకోవాలన్నారు. అనంతరం జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పరికి రత్నం, మేకల మహేందర్, మేకల రవి, శ్రీను, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో 'స్వచ్ఛ తీర్థ'



రామాలయ ఆవరణను శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

నర్సంపేట. జనవరి 20 : అయోధ్య రామ మందిరంలో ఈ నెల 22న ప్రాణ ప్రతిష్ఠాపన జరుగనున్న సందర్భంగా దేవాలయాల శుద్ధి నిర్వహించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు శనివారం బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని రామాలయంలో స్వచ్ఛ తీర్థ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణాన్ని నీటితో కడిగి, ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి ప్రతాప్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, రామాంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు బాల్నె జగన్, గూడూరు సందీప్, కొమాండ్ల సప్తగిరి, కందికొండ శ్రీను. కంగట్ల నాగరాజు, గణేశ్, దేవరకొండ సతీష్, మేడిద అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

• **రామలింగేశ్వర స్వామి దేవాలయంలో...**

నెక్కొండ : అయోధ్యలో రామమందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఈ నెల 22న నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుండటంతో శనివారం రామభక్త బృందం సభ్యులు గుడి ఆవరణలో శ్రమదానం చేశారు. ఆలయం పరిసరాలలో, ఆలయంపై భాగంలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేశారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థ కార్యక్రమాని నిర్వహించామని భక్తులు తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలోని రామాలయం, అంజనేయస్వామి దేవాలయాల వద్ద ఈ నెల 22 న అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామ భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, అంబాల రాంగోపాల్, పులి ప్రసాద్, రాపాక సందీప్, మాచర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల చేతివాటం

వర్ధన్నపేట, జనవరి 20 : ముగ్గురు మహిళలు తమ చేతివాటం ప్రదర్శించి వంటనూనె డబ్బాను అపహరించిన సంఘటన వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఓ కిరాణం దుకాణానికి వెళ్లిన ముగ్గురు మహిళల్లో ఒకరు యజమానిని మాటల్లో పెట్టగా మరో ఇద్దరు మహిళలు సుమారు 20 లీటర్ల వంట నూనె డబ్బాను అపహరించి పరారయ్యారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బాలాజీ జనరల్ స్టోర్‌లో ఈ సంఘటన జరిగింది. కొద్దిసేపటి తర్వాత వంట నూనె డబ్బా కనిపించకపోవడంతో షాపు యజమాని సీసీ టీవీని పరిశీలించగా ఆ ముగ్గురు మహిళల బండారం బయటపడింది. వారు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు అనే బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

విద్యార్థుల అవగాహన ర్యాలీ



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులు

వర్ధన్నపేట, జనవరి 20 : అయోధ్య రామమందిరం పునర్ ప్రతిష్ఠ నేపథ్యంలో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. సీతారాముల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటే విధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వర్ధన్నపేటలోని ఆల్ఫోర్స్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు శనివారం సీతారామచంద్ర, భరత, శత్రుఘ్నులు, ఆంజనేయ వేషాధారణలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 22న అయోధ్యలో రామమందిర్ పునర్ ప్రతిష్ఠ జరగనున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

అభివృద్ధిలో గ్రామస్థుల్ని భాగస్వామ్యం చేయాలి



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో భారతి

చెన్నారావుపేట, జనవరి 20 : గ్రామాల అభివృద్ధిలో ప్రజలందరిని భాగస్వాములు చేయాలని ఎంపీడీవో భారతి అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లి, చెన్నారావుపేట, ఎల్లాయిగూడెం, కోనాపురం. అక్కల్‌చెడ, లింగగిరి పాపయ్యపేట. బోజేర్వు, జోజిపేట నారాయణ తండా, కందిగడ్డతండా, అమృతంగీ, జల్లిలతోపాటు పలు గ్రామాల్లో గ్రామాల అభివృద్ధిపై గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజలందరూ అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. ప్రతీ గ్రామంలో అభివృద్ధి దిశగా పనులు జరుగడానికి ప్రజలు సహకరించాలన్నారు. సమస్యలను గ్రామ సభల్లో వెల్లడించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్‌రాజు, సూపరింటెండెంట్ దయాకర్, ఏపీవో అరుణ, ఏపీఎం ఈశ్వరయ్య, ఉప సర్పంచ్ కాసాని రమేష్, షకీల్, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, జనవరి 20 : మండలంలోని చాపలబండలో ఏడాది కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తోకల వినయ్‌రెడ్డి కుటుంబాన్ని శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, సీనియర్ నాయకుడు కామ శోభన్‌బాబు పరామర్శించి, తండ్రి శ్రీనివాస్‌రెడ్డిని ఓదార్చారు. వినయ్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ దాగం శివాజీ ఉన్నారు.

అదేవిధంగా మండల పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పరుపాటి సుధాకర్‌రెడ్డి, మందపల్లి హెచ్ఎం రాంమూర్తి, తొగర్రాయి మాజీ హెచ్ఎం కుమారస్వామి సందర్శించి నివాళులర్పించారు.

రాజేశ్వర్‌రావు జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం



సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్‌రెడ్డి

నర్సంపేట టౌన్, జనవరి 20 : అర్శనపెల్లి రాజేశ్వర్‌రావు జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని శ్రీరామ విత్తన సంఘం బాధ్యులు గోపు జైపాల్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని మగ్దుంపురం గ్రామంలో శనివారం నిర్వహించిన రాజేశ్వర్‌రావు ప్రథమ వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాజేశ్వర్‌రావు 20 సంవత్సరాలు మగ్దుంపురం గ్రామ సర్పంచ్‌గా, 1987లో చెన్నారావుపేట ఎంపీపీగా, చెన్నారావుపేట సహకార సంఘం అధ్యక్షునిగా, పొదుపు సంఘాల సమితి అధ్యక్షునిగా సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో యాకూబ్‌నాయక్, నూనె కుమారస్వామి, నర్ర స్వప్న, నామాల సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకే బాల సభలు



సమావేశంలో మాట్లాడుతున్న హర్షితరెడ్డి

నర్సంపేట టౌన్, జనవరి 20 : విద్యార్థుల్లో సృజ నాత్మకతను పెంచేందుకే బాలసభలు నిర్వహించడం జరుగుతున్నదని డీహెచ్ఈడబ్ల్యు జెండర్ స్పెషలిస్టు హర్షితరెడ్డి అన్నారు. మండలంలోని గురిజాలలో శనివారం బేటి బచావో బేటి పడావో స్కీమ్‌లో భాగంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా తమ తమ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. హెల్ప్ లైన్ నెంబర్‌లపై బాలికలకు ఆమె అవగాహన కల్పించారు. అనంతరం డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొడిశాల మమత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాతం, గ్రామ వైద్యురాలు సహజ, ఆశ, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

వర్ధన్నపేట రూరల్, జనవరి 20 : ఎలాంటి అనుమతు లు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. శనివారం మండలంలోని ల్యాబర్తి గ్రామ ఆకేరు వాగులో అక్రమంగా ఇసుకను తోడుతున్న రెండు జేసీబీల ను సీజ్‌చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు వాగులో దాడులు నిర్వహించగా డ్రైవర్లు పారిపోవడంతో జేసీబీలను పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. విచారణ చేసిన అనంతరం జేసీబీతో సహాయంతో తప్పుతున్న భూక్యా రవీందర్, మహ్మద్ రషీద్‌లపై కేసు నమోదు చేసినట్లు ప్రకటించారు.

ఎస్ఎంసీ ఎన్నికలకు వేళాయే

(5వ పేజీ తరువాయి)

కమిటీను ఎన్నుకుంటారు.

అభివృద్ధి కోసమే ఎస్ఎంసీ...

పాఠశాలల అభివృద్ధి, నిర్వహణలో భాగస్వాముల వుతూ కమిటీ పాఠశాలను నిరంతరం పర్యవేక్షిస్తుంది. రెండు నెలలకోసారి ఎస్ఎంసీ కమిటీ సమావేశం నిర్వహించి విద్యావిషయక అంశాలతోపాటు పాఠశాల నిర్వహణ సంబంధిత అంశాలను చర్చిస్తారు.పాఠశాల అభివృద్ధికోసం చేపట్టాల్సిన చర్యలను తీసుకోవడం, మధ్యాహ్న భోజన తీరును పర్యవేక్షిస్తారు. పాఠశాల అభివృద్ధికోసం దాతల సహకారం తీసుకుంటూ పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారు.

ఎస్ఎంసీల బాధ్యతలు ఇవే...

పాఠశాల పనితీరును పరిశీలించి, అభివృద్ధి ప్రణాళి కలను రూపొందించి సిఫారసు చేస్తారు. పాఠశాలకు అందుతున్న నిధుల వినియోగాన్ని పర్యవేక్షిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల గైర్హాజరుపై శ్రద్ధ చూపి గైర్హాజరు తగ్గించేందుకు కృషి చేస్తారు. ఉపాధ్యాయుల హాజరు, బోధన, బోధనేతర సిబ్బంది అందుబాటుపై సమీక్షలు నిర్వహించి పర్యవేక్షిస్తారు. పాఠశాలల్లో ని ర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, నాణ్యత ప్రమాణాలను పరిశీలించి పర్యవేక్షిస్తారు. పాఠశాల వార్షిక ఆదాయ, ఖర్చు వివరాలను రూపొందిస్తారు. పాఠశాల ల అభివృద్ధి కోసం అవసరమయ్యే అన్ని చర్యల్లో భాగస్వాములు అవుతారు.

ఎన్నికల విధానం ఇదే...

తరగతిలో ఆరుగురు విద్యార్థులకంటే ఎక్కువ ఉం టేనే ఆ తరగతి నుంచి తల్లిదండ్రులను ఎంపిక చేస్తారు. అంతకంటే తక్కువగాఉంటే ఆ తర్వాత తరగతిలో కలిపి ఎంపిక చేస్తారు. ప్రతీ తరగతి నుంచి ముగ్గురు తల్లిదండ్రుల చొప్పున ఎంపిక చేస్తారు. జనరల్ నుంచి ఒక్కరు, బీసీ నుంచి ఒక్కరు, ఎస్సీ, ఎస్టీల నుంచి ఒక్కరు చొప్పున ముగ్గురు సభ్యులను ఎంపిక చేస్తారు. ఎన్నికలకోసం సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటుచేస్తారు. ఎన్నికలు నిర్వహించడానికి 50శాతం మంది తల్లిదండ్రులు(కోరం) హాజరుకావాలి. చేతులెత్తే విధానంలో ఎన్నికలు నిర్వహిస్తారు. అన్ని తరగతుల నుంచి ఎన్నికైన సభ్యులు వారిలో నుంచి ఒక్కరిని చైర్మన్‌గా, మరొకరిని వైస్ చైర్మన్‌గా ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ ఇద్దరిలో ఒకరు బీసీల నుంచి మరొకరిని ఎస్సీ, ఎస్టీల నుంచి ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఇద్దరిలో ఒక్కరు మహిళను ఎన్నుకోవాల్సి ఉంటుంది. కమిటీ లో అధ్యక్షుడిగా చైర్మన్, ఉపాధ్యక్షుడి వైస్ చైర్మన్, మెంబ ర్ కన్వీనర్‌గా ఎక్స్అఫీషియో సభ్యుడు(స్థానిక కార్పొరే టర్, కౌన్సిలర్, వార్డు మెంబరు), ఎన్నుకోబడిన సభ్యు లు, కోఆప్టెడ్ మెంబర్స్ ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక సంస్థల చైర్మన్‌లు ఉంటారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి: పాఠశాలలకు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)ల నియమకానికి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం పాఠశాలలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రకటించారు. దీంతో మండలంలోని 41 ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. 2019 నవంబర్‌లో ఎంపిక చేసిన ఎస్ఎంసీలే పాఠశాలలో కొనసాగుతున్నాయి. దీంతో హెచ్ఎంలు ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.



ఎస్ఎంసీ ఎంపికకు షెడ్యూల్ విడుదల చేస్తున్న దుగ్గొండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామస్వామి